ఇంద్రవెల్లికి తరలివెళ్లిన ఆదివాసులు

నార్నూర్, డిసెంబర్ 9 : ఇంద్రవెల్లిలో నిర్వహించిన ఆదివాసీ అస్తిత్వ పోరుగర్జన సభకు నార్నూర్, గాదిగూడ మండలాల్లోని ఆదివాసీ అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, ఉద్యోగులు, మేధావులు పెద్ద సంఖ్యలో సోమవారం తరలివెళ్లారు. వెళ్లిన వారిలో తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షుడు కనక ప్రభాకర్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దాదిరావ్, జిల్లా ఉపాధ్యక్షుడు మెస్రం మానిక్‌రావ్, మాస్కు పటేల్, మండలాధ్యక్షుడు శ్రీరామ్ ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక

ఇచ్చోడ, డిసెంబర్ 9 : పంచాయతీ కార్యదర్శుల మండల కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా షేక్ అజార్, జనరల్ సెక్రెటరీగా కాంబ్లే రాహుల్, ట్రెజరీగా రాజేశ్వర్, సభ్యులుగా పురుషోత్తం, ప్రశాంత్, జ్ఞానేశ్వర్, శంకర్, ధరసింగ్, పరమేశ్వర్, కిరణ్ కుమార్, సురేశ్, సునీల్‌కుమార్, సాయన్నను ఎన్నుకున్నారు.

సీఎం కప్ క్రీడలు ప్రారంభం

గుడిహత్నూర్, డిసెంబర్ 9 : మన్నూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సీఎం కప్ క్రీడలను యువజన క్రీడల జిల్లా అధికారి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కార్యక్రమంలోఎంపీడీవో అబ్దుల్ హై, ఎంఈవో రాథోడ్ ఉదయ్‌రావ్, హెచ్ఎం సంతోషికుమార్, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్‌పై ఆసక్తి పెంపొందించుకోవాలి

ఎదులాపురం, డిసెంబర్ 9 : సైన్స్‌పై ఆసక్తి పెంపొందించుకొని వినూత్న ఆవిష్కరణలతో భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆదిలాబాద్ డీఈవో ప్రణీత సూచించారు. ఆదిలాబాద్‌లోని లిటిల్‌స్టార్ హైస్కూల్‌లో సోమవారం నిర్వహించిన స్కూల్ లెవల్ సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆమె ప్రారంభించారు. విద్యార్థుల ఆవిష్కరణలు నిత్య జీవితంలో సాధారణంగా ఎదుర్కొనే సమస్యలను సైన్స్ ద్వారా పరిష్కరించేలా పలు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఆసక్తిగా తిలకించి వారి నుంచి వివరాలను సేకరించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రఘురమణ, ఆరె భాస్కర్, డీఈవో సీసీ రాజేశ్వర్, పాఠశాల ప్రిన్సిపాల్ కమలాకర్ రెడ్డి పాల్గొన్నారు.

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలి

తలమడుగు, డిసెంబర్ 9: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలని మండల విద్యాశాఖాధికారి వెంకట్‌రావ్ అన్నారు. సోమవారం మండలంలోని సాయిలింగి ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు సంబంధించిన పలు రికార్డులు పరిశీలించారు. మధ్యాహ్న భోజనంపై నిర్లక్ష్యం వహించొద్దని, మెనూ ప్రకారం పెట్టాలన్నారు. పదో తరగతి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆయన వెంట పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఎస్టీయూ రాష్ట్ర కార్యవర్గంలో ఇద్దరికి చోటు

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 9: నిర్మల్ జిల్లాకు చెందిన ఇద్దరు ఎస్టీయూ నాయకులకు రాష్ట్ర కార్యవర్గంలో చోటు లభించిందని జిల్లా అధ్యక్షుడు భూమన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ తెలిపారు. జిల్లాకు చెందిన ఎండీ ఇర్ఫాన్ షేక్ రాష్ట్ర కార్యదర్శిగా, ఎయిడెడ్ పాఠశాల విభాగం రాష్ట్ర కోకన్వీనర్‌గా చొక్కారావు నియమితులయ్యారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పార్వతిరెడ్డి, సదానందం గౌడ్, భూమన్న యాదవ్, లక్ష్మణ్‌కు కృతజ్ఞత లు తెలిపారు.

16న సీఆర్టీల సమ్మెబాట

ఉట్నూర్,డిసెంబర్ 9: తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఈ నెల 16 నుంచి సమ్మెబాట పట్టనున్నట్లు తెలంగాణ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు మర్సుకోల తిరుపతి, అధ్యక్షుడు రమేశ్ పేర్కొన్నారు. సోమవారం ఉట్నూర్ డీఎస్పీ నగేందర్ గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వంశీ, సభ్యులు రాంచందర్, సుంగు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌లు అరెస్ట్

నర్సాపూర్ (జి), డిసెంబర్ 9: తమ పదవికాలంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు విడుదల చేయాలని కోరుతూ చేపట్టిన 'చలో అసెంబ్లీ'కి తరలివెళ్తున్న నిర్మల్ నియోజకవర్గంలోని మాజీ సర్పంచ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లకు తరలించారు. మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం తెల్లవారుజామున మాజీ సర్పంచ్‌లను పోలీసులు ఇండ్ల వద్దనే అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు చెల్లించాల్సిన బిల్లులు అందించకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని అన్నారు. మంజూరు చేసే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్ గోవింద్ రెడ్డి, శ్రీనివాస్, సురేశ్ ఉన్నారు.

నర్సాపూర్ (జి): మాజీ సర్పంచ్‌లను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

దస్తురాబాద్, డిసెంబర్ 9 : పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని తలపెట్టిన నేపథ్యంలో సోమవారం మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ భూక్యా రాజు నాయక్, మాజీ సర్పంచ్‌లు రాజమణిశివయ్య, ప్రభాకర్, సురేశ్ నాయక్, శంకర్, నిరోశలక్ష్మీరాజం, పోశవ్వ, మాణిక్ రావ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ముడికే ఐలయ్య యాదవ్, నాయకులు దాసరి సుధాకర్ ఉన్నారు.

పెంబి: మాజీ సర్పంచ్‌లను అరెస్ట్ చేసిన పోలీసులు

ఖానాపూర్‌రూరల్: సర్పంచ్‌లను అరెస్టు చేసిన పోలీసులు

పెంబి, డిసెంబర్ 9: మండలంలోని ఇటిక్యాల, తాటిగూడ, కోశగుట్ట మాజీ సర్పంచ్‌లను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు మహేందర్, తానాజీ, రాజు మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ నాయకులు కున్సోత్ విలాస్, ఆత్రం రమేశ్, టేకం శ్రీనివాస్ ఉన్నారు.

ఖానాపూర్ రూరల్, డిసెంబర్ 9 : ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లను పోలీసులు అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు పార్శపు శ్రీనివాస్, పడిగెల శేఖర్, వెంకట్రాజం, అడిదెల మహేందర్, పెద్ది నర్సయ్య ఉన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన

నల్ల బ్యాడ్జీతో నిరసన తెలుపుతున్న వారం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని జిల్లా అధ్యక్షుడు బుట్టి శివకుమార్

ఎదులాపురం, డిసెంబర్ 9 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా అభిప్రాయాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తూ.. రాష్ట్ర ప్రజలు ఆరాధించే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సైతం మార్చేయడం అమానుషమని బీఆర్ఎస్వీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని జిల్లా అధ్యక్షుడు బుట్టి శివకుమార్ నిరసిస్తూ ఆదిలాబాద్‌లో ఆయన నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కోట్లాదిమంది ప్రజలు ఆరాధించే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సైతం కాంగ్రెస్ ప్రభుత్వం వారి అనుకూలంగా చేతి గుర్తు సింబల్ ఏర్పాటు చేసి పెట్టడం అమానుషమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సారథ్యం నిరసన వ్యక్తం చేస్తే రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడడం ప్రజాగళాన్ని గొంతు నొక్కడం అవుతుందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

పరామర్శిస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

జైనథ్, డిసెంబర్ 9: జైనథ్ మండలంలోని మాజీ సర్పంచ్ ఆశారెడ్డి భార్య విజయమ్మ, కుంటపెద్ద నాగిరెడ్డి ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను సోమవారం మాజీ మంత్రి జోగు రామన్న పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, పుండ్రు వెంకటరెడ్డి, భూమన్న ఉన్నారు.

3.8 కిలోల గంజాయి స్వాధీనం: ముగ్గురు అరెస్టు

ఎదులాపురం, డిసెంబర్ 9: ద్విచక్ర వాహనంపై అక్రమంగా తరలిస్తున్న 3.8 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. సోమవారం ఆదిలాబాద్ రూరల్ మండలం దార్లొద్ది నుంచి గంజాయి ఆదిలాబాద్‌కు ద్విచక్ర వాహనంపై తీసుకొని వస్తున్నాడు. వన్ టౌన్ ఎస్ఐ అశోక్ సిబ్బందితో కలిసి స్థానిక ఏరోడ్రం సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. దార్లొద్దికి చెందిన గేడం సురేశ్(21), సిడాం సురేశ్(19), బేల మండలం గార్కగూడెం గ్రామానికి చెందిన మెస్రం శ్రీహరి(19)ని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం దళిత వ్యతిరేక చర్యలకు పాల్పడుతోంది..

అర్ధనగ్న దీక్షలో దళిత యువకుడు కొత్తూర్ శంకర్

కుభీర్, డిసెంబర్ 9 : నిర్మల్ జిల్లా కుభీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీలకు రిజర్వేషన్ అయినా.. దానిని భర్తీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దళితులపై వివక్ష చూపుతూ దోబూచులాడుతోందని దళిత యువకుడు కొత్తూర్ శంకర్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు ఎదుట పెట్రోల్ బాటిత్‌తో అర్ధనగ్న ప్రదర్శన చేపట్టి నిరసన వ్యక్తం చేశాడు. వెంటనే చైర్మన్ పదవిని ఎస్సీలతో భర్తీ చేయకపోతే పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానని భీష్మించుకుని కూర్చున్నాడు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన రిజర్వేషన్‌ను తుంగలో తొక్కేందుకు కాంగ్రెస్ నాయకులు కుట్రలు పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శంకర్‌కు దళితులు, దళిత నాయకులు సంఘీభావం ప్రకటించారు. అనంతరం అక్కడి నుంచి శంకర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

అక్రమంగా మొరం తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

ఖానాపూర్ టౌన్, డిసెంబర్ 9: ఖానాపూర్‌లో అక్రమంగా మొరం తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తహసీల్దార్ శివరాజ్ తెలిపారు. నాలుగు ట్రాక్టర్లకు ఎలాంటి పత్రాలు లేకపోవడంతో రెండింటిని తహసీల్ కార్యాలయానికి తరలించారు. మిగతా రెండింటిని డ్రైవర్లు అక్కడే వదిలేసి వెళ్లిపోయి మరల వచ్చి ట్రాక్టర్లను తమకు తెలియకుండా తీసుకుపోయారు. సంఘటన స్థలంలో పట్టుకున్న ట్రాక్టర్ల నంబర్లను సిబ్బంది నమోదు చేయలేకపోడంతో పారిపోయిన ట్రాక్టర్ల యాజమానులను గుర్తించడం కష్టంగా మారిందని తహసీల్దార్ తెలిపారు.

ద్విచక్రవాహనాల ఢీ: నలుగురికి గాయాలు

బోథ్, డిసెంబర్ 9 : బోథ్– నిర్మల్ రహదారిపై పొచ్చెర క్రాస్ రోడ్డు సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించి వివరాలు.. దశ్వంత్‌రావ్, మరొకరు ద్విచక్రవాహనంపై బోథ్ వైపు వస్తున్నారు. మరో ద్విచక్రవాహనంపై ఆకాశ్, రవితేజ, వంశీ వస్తున్నారు. ముందు ఉన్న ద్విచక్ర వాహనాన్ని వెనుక వైపు నుంచి ఢీ కొట్టడంతో ఆకాశ్, రవితేజ, వంశీ, దశ్వంత్‌రావ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షత గాత్రులను 108 వాహనంలో బోథ్‌లోని సీహెచ్‌సీకి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఆదిలాబాద్‌లోని రిమ్స్‌కు తరలించారు.

వార్డుల వారీగా ఓటరు జాబితాను సిద్ధం చేయండి

దిలావర్‌పూర్, డిసెంబర్ 9: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటరు జాబితాను త్వరగా సిద్ధం చేయాలని అందుకు కోసం పంచాయతీ కార్యదర్శులు దీనిపై దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. సోమవారం దిలావర్‌పూర్ మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో, ఎంపీవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుల వారీగా జాబితాపై మండలాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కోరారు. అనంతరం న్యూలోలం గ్రామంలోని లిటిల్ స్కాలర్ పాఠశాలలో నిర్వహించనున్న సీఎంకప్ పోటీల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎంపీవో గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శులు శ్రావణ్, స్వాతి, సునీల్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

సర్వే వివరాలు కంప్యూటరీకరణ

కుంటాల, డిసెంబర్ 9: కుంటాలలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే వివరాల కంప్యూటరీకరణ పనిని డీపీవో శ్రీనివాస్ పరిశీలించారు. డేటాను వార్డులు, పంచాయతీల వారీగా పకడ్బందీగా నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. దానికి ముందు సీఎం కప్ పోటీలను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో లింబాద్రి, ఎంపీవో రహీం ఖాన్ ఉన్నారు.

దొంగతనం కేసులో నలుగురు అరెస్టు

బేల, డిసెంబర్ 9 : బేల మండలం డోప్తాల గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన దొంగతనం కేసులో నలుగురిని అరెస్టు చేసినట్లు జైనథ్ సీఐ సాయినాథ్ తెలిపారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ సాయినాథ్, ఎస్ఐ దివ్యభారతి వివరాలు వెల్లడించారు. ఆదివారం డోప్తాల గ్రామంలోని కుంచాల విఠల్ తన ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనులకు వెళ్లగా ఇంటి తాళం పగల గొట్టి బీరువాలో నుంచి రెండు తులల పుస్తెలుతాడు, ఏడు గ్రాముల బుట్ట కమ్మలు, మూడు గ్రాముల రింగులు, 100 గ్రాముల వెండి పట్టీలు, రూ.35వేలు నగదు చోరీ అయినట్లు ఫిర్యాదు చేశారు. దొంగతనం కేసును ఎలాగైనా ఛేదించాలని ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి సూచించగా వెంటనే జైనథ్ సీఐ సాయినాథ్, ఎస్ఐ దివ్యభారతి సంఘటన స్థలాన్ని పరిశీలించి గ్రామంలోని పలువురిని విచారించారు. అదే గ్రామానికి చెందిన కుంచల్ వార్ అభిలాష్, బుసే బాడిరాం ఈ దొంగతనం చేసినట్లు విచారణలో తెలిగా వారిద్దరిని బేల మండలంలో పట్టుకోగా వారు నేరాన్ని అంగీకరించారు. దొంగలించిన సొమ్మును అదే గ్రామానికి చెందిన ఉట్లవార్ సతీశ్, వాసాడ్ అరవిందర్‌కు దొంగతనం చేసిన ఆభరణాలు అమ్మినట్లు తెలుపగా వెంటనే వారిని కూడా అదుపులో తీసుకొని వారి వద్ద నుంచి రెండు తులాల పుస్తెలుతాడు, ఒక బిట్టుకమ్మ, ఒక రింగ్, రెండు వెండి పట్టిగొలుసులు, రూ.14200 నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసును 24 గంటల్లో ఛేదించిన జైనథ్ సీఐ సాయినాథ్, బేల ఎస్ఐ దివ్యభారతి, ఏఎస్ఐ జీవన్, కానిస్టేబుళ్లు ప్రభాకర్, రాజు, రమేశ్‌ను ఎస్పీ గౌష్ అలం అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న జైనాథ్ సీఐ సాయినాథ్

16న ఉట్నూర్ ఐటీడీపీ ముట్టడిని జయప్రదం చేయాలి

మాట్లాడుతున్న కొలాం సేన సంఘం అధ్యక్షుడు కొడప సోనేరావ్

ఎదులాపురం, డిసెంబర్ 9 : ఆదివాసీ కొలాంల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16న ఉట్నూర్‌లోని ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కొలాం సేన సంఘం అధ్యక్షుడు కొడప సోనేరావ్ తెలిపారు. సోమవారం ఆదిలాబాద్‌లోని అంబేద్కర్ భవనంలో సంఘం సభ్యులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముట్టడికి సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా కోలాం సేన సంఘం అధ్యక్షుడు సోనేరావ్ మాట్లాడుతూ.మన్నేవార్లను కొలాం పరిధిలోని తీసుకోవద్దని, ఐటీడీఏ నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఐటీడీఏ కార్యాలయ ముట్టడి కార్యక్రమంలో కొలాం సంఘం నాయకులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో కొలాం సేన సంఘం జిల్లా అధ్యక్షుడు మడావి గోవింద్‌రావ్, కుమ్రం సూరు యువజన సంఘం అధ్యక్షుడు కుమ్ర రాజు, టేకం ముక్త, మడావి జంగు, టేకం లక్ష్మణ్, కుమ్ర లక్ష్మీబాయి, టేకం గణేశ్ పాల్గొన్నారు.

నవోదయ స్కూల్ మంజూరు కాకపోవడం సిగ్గుచేటు

భైంసా, డిసెంబర్ 9 : రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాల్లో ఒకటి చొప్పున నవోదయ విద్యాలయాలు మంజూరైనప్పటికీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు మంజూరు కాకపోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యుడు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ అన్నారు. సోమవారం భైంసాలోని ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బీజేపీ నుంచి నలుగురు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ ఉన్న కూడా నవోదయ స్కూల్ మంజూరు చేయించడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. సుమారు 500 మంది విద్యార్థులకు అన్యాయం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి విషయంలో కూడా పట్టించుకోవడం లేదని విమర్శించారు.

నర్మదేశ్వరుడిని దర్శించుకున్న మాజీ ఎంపీపీ

బోథ్, డిసెంబర్ 9: బోథ్ మండలం నిగిని గ్రామ పంచాయతీ పరిధిలోని కైలాస్ టెకిడి నర్మదేశ్వర ఆలయ వార్షికోత్సవంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్మదేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. గత బీఆర్ఎస్ హయాంలో ఆలయ నిర్మాణానికి రూ.50 లక్షలు, రోడ్డు నిర్మాణానికి రూ.12 కోట్లు, తాత్కాలిక రోడ్డు అభివృద్ధి కార్యక్రమాల ప్రాధాన్యం ఇచ్చామని గుర్తు చశారు. కార్యక్రమంలో బొడ్డు శ్రీనివాస్, గంగమల్లు, గాజుల సుగుణకర్, కదం చక్రపాణి, గొల్లపెల్లి సందీప్, తుల హరీశ్ పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడా పోటీలు

బోథ్, డిసెంబర్ 9 : బోథ్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మైదానంలో ఈ నెల 10, 11, 12వ తేదీల్లో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమేశ్ తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి పోటీల నిర్వహణపై వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నారు. మండల స్థాయి పోటీల కోసం బీఆర్ఎస్‌కు చెందిన మాజీ సర్పంచ్‌లు శ్రీధర్ రెడ్డి, సురేందర్ యాదవ్ రూ.8 వేలు విరాళంగా అందజేశారు. సమావేశంలో ఎంపీవో జీవన్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

30శాతం వాటా ఇచ్చే స్వచ్ఛంద సంస్థలు దరఖాస్తులు చేసుకోవాలి

ఎదులాపురం, డిసెంబర్ 9: మావల పోలీస్ స్టేషన్ వెనకాల ప్రభుత్వ భవనంలో వృద్ధాశ్రమాన్ని మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల శాఖతో ఒక సంవత్సరం పాటు పని చేయడానికి (కో-మేనేజ్‌మేంట్) అర్హత కలిగిన, కనీసం 30శాతం వాటా ఇచ్చే స్వచ్ఛంద సంస్థల నుంచి దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ అధికారి సబిత ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు పూర్తి సమాచారం కోసం https://adilabad.telangana.gov.in ను సందర్శించి అన్ని పత్రాలతో జిల్లా కేంద్రం విద్యానగర్‌లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ఈ నెల 10 నుంచి 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు అందజేయాలన్నారు. ఇతర వివరాలకు 08732-222058 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

12న చలో హైదరాబాద్

ఎదులాపురం, డిసెంబర్ 9: అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 12వ తేదీన నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కిరణ్ అన్నారు. చలో హైదరాబాద్ కార్యక్రమానికి అంగన్‌వాడీ ఉద్యోగులకు అనుమతి ఇవ్వాలని డీడబ్ల్యూవో సబితాకు తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులతో కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, జగిత్యాల: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

పెన్‌గంగ ఇసుక అక్రమ తవ్వకాలపై అధికారులకు ఫిర్యాదు

భీంపూర్, డిసెంబర్ 9 : భీంపూర్ మండలం వడూర్ పెన్‌గంగ నుంచి కొందరు అక్రమ ఇసుక రవాణా చేసే ప్రయత్నం చేస్తే అడ్డుకున్నామని ఇకపై అది జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వడూర్ గ్రామస్తులు సోమవారం మైనింగ్ అధికారులు, ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఈ విషయం ఆదిలాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కూడా ఫిర్యాదు సమర్పించారు. ఫిర్యాదు చేసిన వారిలో మాజీ ఎంపీటీసీ భోజన్న, మంగదుడ్ల శ్రీనివాస్, సుందర్శన్,. ఏనుగు రమణారెడ్డి, చింత సురేందర్, రుకేశ్ రెడ్డితో సహా మరో 20 మంది ఉన్నారు.

శివుని ఆలయ నిర్మాణానికి భూమి పూజ

నార్నూర్, డిసెంబర్ 9 : మాన్కాపూర్ గ్రామంలో శివుని ఆలయ నిర్మాణానికి మెస్రం ప్రభు మహారాజ్ ఆధ్వర్యంలో సోమవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావ్, మెస్రం మోతీరాంపటేల్, మాజీ ఉప సర్పంచ్ రాయిసిడాం రూప్‌దేవ్, పెసా కోఆర్డినేటర్ కోట్నాక్ నాగోరావ్, జైభారత్ జిల్లా అధ్యక్షుడు దీపక్, బాదిరావ్, నాగోరావ్, లచ్చు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్‌పాసుల పంపిణీ

సారంగాపూర్, డిసెంబర్ 9: బీరవెల్లి గ్రామంలో సోమవారం నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి ఆదేశాల మేరకు ఆర్టీసీ అధికారులు దివ్యాంగులకు రాయితీ బస్‌పాసులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బస్‌పాసుల ఆఫీసర్ రమణ, సాయారెడ్డి, మారుతిరెడ్డి, దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు నర్సయ్య, నవీన్, ప్రశాంత్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో బోరువేయించిన చైర్మన్

సారంగాపూర్, డిసెంబర్ 9: మండలంలోని స్వర్ణ గిరిజన ఆశ్రమ పాఠశాలలో సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్‌హాది సొంత ఖర్చులతో బోరు వేయించారు. ఆశ్రమ పాఠశాలలో చాలా రోజుల నుంచి విద్యార్థినులు నీటి కోసం ఇబ్బందులు ఎ